# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది:23.09.2020(బుధవారం ఉదయం) వరకు

<u>బులెటిన్ నెం . XXXI/75/2020</u> <u>తేది:18.09.2020</u>

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 26-34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 17-26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 26-35 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20-26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో వర్షాధార పంటపొలాల్లో నుండి మురుగు నీటిని తీసివేయాలి.

**వరి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో, వరిలో బాక్టీరియా ఎండాకు తెగులు సోకుటకు అనుకూలం, తొలిదశ వ్యాప్తి నివారణకు, మురుగు నీటిని తీసివేసి 0.4 గ్రా. అగ్రిమైసిన్ లేదా 0.2 గ్రా. ప్లాంటోమైసిన్ మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో తాటాకు తెగులు మరియు కాండంతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. పురుగు మరియు తెగులు గమనించినట్లయితే, నివారణకు

  **తాటాకు తెగులు**

  – 2 మి.లీ. ప్రోఫినోఫాస్ లేదా 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **కాండంతొలుచు పురుగు**

  – 10 కిలోల కార్బోఫ్యురాన్ 3G గుళికలు లేదా 4 కిలోల ఫోరేట్ గుళికలను నాటిన 15-20 రోజుల తరువాత ఎకరా పొలంలో వేసుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో సుడిదోమ ఆశించుటకు అనుకూలం. నివారణకు 0.4 గ్రా. డైనోటేఫ్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేలా పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,
  - విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 24 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా. థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.
  - ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా క్లోరాన్‌ట్రినిలిప్రోల్ 0.4 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఎర్వినియ ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం, నివారణకు 100 కిలోల వేప పిండి మరియు 4 కిలోల బ్లీచింగ్ పౌడర్ కలిపి పొలమంతా చల్లుకోవాలి.

**ప్రత్తి**

- ప్రస్తుత మేఘావృతమైన ఆకాశం ప్రత్తిలో గూడు మరియు పూత రాలుటకు అనుకూలం, నివారణకు, 2 మీ.లి. ప్లానోఫిక్స్ మందును పది లీటర్ల నీటికి కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ఆకుమచ్చ తెగులు మరియు రసం పీల్చే పురుగుల నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ మరియు 0.3 గ్రా. ఫ్లోనికామిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో గులాబి రంగు పురుగు ఆశించడమైనది. పురుగు ఉనికిని గమనించడానికి ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకొని వరుసగా 3 రోజులు 7-8 తల్లి రెక్కల పురుగులు గమనించినట్లయితే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నివారణకు, 1.5 గ్రా. థయోడికార్బ్ లేదా 2 మి.లీ. క్లోర్ పైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో ఆకులు ఎర్ర బడడం గమనించడమైనది. నివారణకు, 10 గ్రా. మేగ్నిసియం సల్ఫేట్, 10 గ్రా. యూరియా మరియు 1.5 గ్రా. బోరాక్స్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కంది**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో పైటోఫ్తోరా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం, తెగులు గమనించిన చోట నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళను పూర్తిగా తడిపి తెగులు వ్యాప్తి నివారించుకోవాలి.

**సోయాచిక్కుడు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో ఆకుమచ్చ తెగులు ఆశించడానికి అనుకూలం, నివారణకు 2.5 గ్రా. కార్బెండజి మ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు 1.5 గ్రా. థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో పల్లాకు తెగులు గమనించడమైనది. నివారణకు 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కూరగాయల పంటలలో ఆకుమచ్చ తెగులు సోకుటకు అనుకూలము. తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు
  - కోళ్ళలో కొక్కెర తెగులు, గొర్రెలలో చిటుకు, మశూచి వ్యాధి మరియు PPR
  - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి, గొంతు మరియు గాలికుంటు వ్యాధి, సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901